Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 264
పేజీలు : 3

బుధవారం
22.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## మరోమారు శాంతి చర్చలకు

# యూఎస్, ఇరాన్



### డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్



**టీ మీడియా, ఏప్రిల్ 21, ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్? శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్? సిగ్నల్? ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్? రాజధాని ఇస్లామాబాద్? వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది.కాగా, పాకిస్థాన్? నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్?, ఇరాన్? పార్లమెంట్ స్పీకర్? మొహమ్మద్? బాఘేర్ ఖలీబాఫ్? తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్? చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్? 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**బాంబులు వేస్తాం**

ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే? హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులో జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు.

ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా? అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్?కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్?గా, తమ వద్ద ఇంకా బయటపెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.

**ఇరాన్‌కు ప్రాతినిధ్యం వహించేది ఎవరో?**

ఇరాన్?తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్?హౌస్? ప్రకటించింది. యితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.

**హర్మూజ్ జలసంధి సంగతేంటి?**

పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్? జలసంధిపై ఇరాన్? పట్టు సాధించింది. అందుకే ఇరాన్? హర్మూజ్?పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్? నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్?కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

**మొదటి రౌండ్ చర్చలు విఫలమైంది అందుకే!**

యూఎస్?-ఇరాన్? మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం- ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ ప్రాక్సీ గ్రూపులు, హర్మూజ్ జలసంధి అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడమే. అమెరికా తమపై బెదిరింపులకు దిగడాన్ని సహించమని, బెదిరింపుల నీడలో తాము చర్చలకు అంగీకరించమని ఖలీబాఫ్ ఇంతకు ముందే స్పష్టం చేశారు.

**పాక్ ఆశాభావం**

మరోవైపు అమెరికా-ఇరాన్? మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్? తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్?లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్? 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్?-ఇరాన్? అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్? అలీ అభిప్రాయపడ్డారు.

## అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీ

3లో..

## మరో సకల జనుల సమ్మెగా మారబోతుంది

- ఆర్టీసీ జేఏసీ వార్నింగ్



**టీ మీడియా,ఏప్రిల్21, హైదరాబాద్:** సమస్యల పరిష్కారానికి సమ్మె చేపడుతున్నామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని పేర్కొన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చి 41 రోజులు అవుతున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం తమను చర్చలకు పిలవలేదని తెలిపారు. కనీసం సమ్మె నివారణ చర్యలు కూడా చేపట్టలేదని పేర్కొన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అడుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఈదురు వెంకన్న మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఈ అంశాన్ని విస్మరించిందని అన్నారు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామని వెల్లడించారు. ఈవీ బస్సులు తీసుకొస్తూ హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఈదురు వెంకన్న ఆరోపించారు. ఆర్టీసీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎవరూ భయపడవద్దని.. కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతుందని హెచ్చరించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు.గత ప్రభుత్వం వేసిన కమిటీతో మీకేం సంబంధమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈదురు వెంకన్న నిలదీశారు. కాలయాపన కోసమే కమిటీ పేరుతో నాటకమాడుతున్నారని మండిపడ్డారు. నష్టాల్లో ఉన్న మెట్రో రైలు వ్యవస్థను వెంటనే విలీనం చేశారు.. కానీ ఆర్టీసీని మాత్రం విలీనం చేయకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా చర్చలకు పిలిస్తే జేఏసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**మహాలక్ష్మీ పథకంపై శ్వేతపత్రం ఇవ్వండి: థామస్ రెడ్డి**

ఆర్టీసీ ని అన్యాక్రాంతం చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందని జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి ప్రశ్నించారు. మహాలక్ష్మీ పథకానికి ఎన్ని నిధులు విడుదల చేశారో.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి ఈ ప్రభుత్వానికి ఏంటి బాధ అని ప్రశ్నించారు. ప్రభుత్వం చర్చలకు పిలిస్తే.. వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమ్మె చేసేది కార్మికుల కోసం కాదని.. రాష్ట్ర ప్రజల కోసమని స్పష్టం చేశారు.

## సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు



### సీఎం చంద్రబాబు

**టీ మీడియా,ఏప్రిల్21, విరుధ్‌నగర్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో రోజు తమిళనాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విరుధ్‌నగర్ జిల్లాలో ఆయన పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్డీయే తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉందని ఆయన మిగతా 3లో..

## చొరవ తీసుకోండి'

### సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం లేఖ

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**

లోక్?సభలో డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో భాగంగా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపిన విషయం తెలిసిందే. తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

3లో..





# ఆగని సిలిండర్ల దందా

- రేటు తగ్గింది 'బ్లాకు' తగ్గలేదు
- సొమ్ము చేసుకుంటున్న కేటుగాళ్లు

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**
పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికాల మధ్య యుద్ధం సామాన్యుడి పాలిట శాపంగా మారింది. ఈ నేపథ్యంలో ఇంధన, గ్యాస్ కొరత రాకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తున్నా కొంతమంది అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్?తో సహా వివిధ మండల కేంద్రాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినా, సిలిండర్ల అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు.

**వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బంది**
నిబంధనల ప్రకారం కమర్షియల్ సిలిండర్‌ను రూ.2,105 ధరకు సేల్ చేస్తారు. అలానే చేయాలని ఉన్నప్పటికీ బ్లాక్ మార్కెట్‌లో రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు విక్రయిస్తున్నారని గ్యాస్? సంస్థల సిబ్బందిపై ఆరోపణలు వస్తున్నాయి. అదే విధంగా ఇంట్లోని అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.950 వరకు తీసుకుని సరఫరా చేయాల్సి ఉన్నా, కొందరు డెలివరీ సిబ్బంది రూ.1,500 నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. (కొన్ని రోజుల క్రితం కమర్షియల్ సిలిండర్ రూ.5 నుంచి 6 వేలు, డొమెస్టిక్? రూ.3-3500 వరకు తీసుకున్న సంగతి తెలిసిందే.)

**మచ్చుకు కొన్ని**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చెల్పూరు సమీపంలోని కేటీపీపీ ఉద్యోగి ఈ నెల 2న గ్యాస్ బుకింగ్ చేయగా, 4న సిలిండర్ డెలివరీ చేసినట్లు మొబైల్? ఫోన్?కు సందేశం అందింది. కానీ వాస్తవంగా సిలిండర్ డెలివరీ కాకపోవడంతో వినియోగదారు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను, సిబ్బందిని ప్రశ్నించగా, స్టాక్ లేదని చెప్పి వారం రోజుల తర్వాత ఇచ్చారు. సిలిండర్‌ను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుని వారం తర్వాత తమకు ఇచ్చారని సదరు ఉద్యోగి ఆరోపణలు చేశారు.

**వారం తర్వాత ఇచ్చారు**
భూపాలపల్లి హైటెక్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ సింగరేణి ఉద్యోగి గత నెల మార్చి 25న సిలిండర్ బుకింగ్ చేయగా, 28న డెలివరీ అయినట్లు మొబైల్? ఫోన్?కు మెసెజ్ వచ్చింది. ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించగా వారం రోజుల తర్వాత ఇంటికి వచ్చి సిలిండర్ అందించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలోని అన్ని మండలాల్లో బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

**యథేచ్ఛగా రీఫిల్లింగ్**
ఇలా అనేక చోట్ల చాలా మంది వినియోగదారులకు సిలిండర్ డెలివరీ అయినట్లు సమాచారం వస్తున్నా, నిజానికి మాత్రం ఇవ్వడం లేదు. గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకొని, కొన్ని సంస్థలకు సంబంధించిన ఏజెన్సీల సిబ్బంది అక్రమాలకు తెరలేపారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి టీ, టిఫిన్ దుకాణాలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. కొన్ని హోటళ్లలో గ్యాస్ కొరతతో వంట చెరకుతోనే వంటలు చేస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నా, వాస్తవానికి మొత్తానికి మొత్తం అలా జరగడం లేదు.



**అధికారులపై అనుమానాలు**
మొక్కుబడిగా వంట చెరకుతో చేస్తున్నట్లు చూపుతూ లోలోపల మాత్రం డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. మరికొందరు డెలివరీ సిబ్బంది సహకారంతో జిల్లా కేంద్రంలో రీఫిల్లింగ్ దందా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తేనే వినియోగదారులకు సకాలంలో సిలిండర్ల సరఫరా జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

**బ్లాక్?లో కొనుగోలు చేయలేని పరిస్థితి**
చిన్న చిన్న హోటళ్లు, టీ షాపులు నడుపుకునే వారు ఈ చమురు, గ్యాస్ కొరత వల్ల మూసేసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్లాక్?లో కొనుగోలు చేయాలంటే వారి ఆదాయానికి మించి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. అలా అని ఖాళీగా ఉంటే రోజు దినదినగండంగా మారుతుంది. ఈ సంక్షోభం వల్ల ద్రవ్యోల్బణం పెరిగి సామాన్య ప్రజలు చెప్పలేని ఇబ్బందులు పడుతున్నారు.

# భూ బాధితులకు 2వ రోజు నిరహార దీక్ష

**టీ మీడియా ఏప్రిల్ 21,పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలో నీ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వైండింగ్ లో ఇల్లు కోల్పోయిన వారికి రెండవ రోజు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీఇల్లు కోల్పోయినవారి దీక్ష లో శ్రీధర్ రెడ్డి బస్వరాజ్ గౌడ్ వెంకటేష్ జి హన్మంత్ రెడ్డి జనార్ధన్ గౌడ్ శ్యామ్ లాల్ పరందములు వెంకట్ రావు ఖాజా మైనాద్దీన్ బత్తుల భారతి కి పూలమాల వేయడం జరిగింది కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వానికి ఇంతనన్న సోయి ఉందా 42 ఎండల్లో బాధితులు ధర్నాలు చేస్తుంటే కనిసం వాళ్ల ఘోడు వినరా అని ప్రశ్నించారు. బాధితులు మున్సిపల్ కమిషనర్ ను ఎం ఆర్ ఓ ను చివరకు కలెక్టర్ ను ఎం ఎల్ ఏ ని కలిసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయే సరికి వారు ధర్నాకు దిగారని మీ అసమర్థత పాలన వల్లే ఇలా చేయాల్సి వచ్చిందని అన్నారు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ రోడ్డు ఇరుకుగా ఉండటం తో స్వచ్ఛందంగా వారు తమ ఇళ్లను ఇవ్వడం జరిగింది ఇల్లు కోల్పోయి మూడు సంవత్సరాలు కావస్తున్న బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదని ప్రభుత్వం ఇచ్చే 5 లక్షలు కూడా వాళ్లకు ఇచ్చి ఆదుకోవాలని అలాగే అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు డ్రైనేజీ ని పూర్తి చేయాలనీ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు గ్రామ పంచాయతీ నుండి అప్గ్రేడ్ చేయించి మున్సిపాలిటీ కావడం అలాగే వనపర్తి కి ధీటుగా ఫండింగ్ తెచ్చి అభివృద్ధి చేసే క్రమంలో ఎలక్షన్ లో ప్రభుత్వం మారటం జరిగింది ఏది ఏమైనా అభివృధికి ఆటంకాలు తేకుండా పాలక వర్గం అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు కనీసం కమిషనర్ కాని మున్సిపల్ పాలక వర్గం కాని వాళ్ళను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం ఇప్పటికైనా స్పందించాలని అన్నారు ప్రజల సౌకర్యర్థం చౌరస్తా ప్రాంతం లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఊరు అభివృద్ధి కోసం బాధితులు త్యాగాలు చేసారని వారికి న్యాయం జరగక పోవడం బాధాకరం అని ఇక్కడున్నా పాలక వర్గానికి బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేసింది కింది స్థాయి నుండి పై స్థాయి వరకు మీరే ఉన్నారు కాబట్టి బాధితుల దగ్గరకు వచ్చి వారి న్యాయ మైన కోరికలు నెరవేర్చాలని అన్నారు. ఎవరికీ ఇల్లు కావాలనో అడిగి మా ప్రభుత్వం లో కట్టిన డబల్ రూమ్ లు ఉన్నవి స్థలం కావాలంటే మేము చదును చేసిన ప్లాట్లే ఉన్నాయ్ అవే ఇవ్వండి అడిగి ఇవ్వడానికి ఇంత టైం ఎందుకు అని వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి కర్రెస్వామి రాజశేఖర్ కౌన్సిలర్లు కరుణశ్రీ సాయినాథ్ శంకర్ నాయుడు శివప్రసాద్ రెడ్డి మన్యం సహదేవుడు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ వీరస్వామి పరమేష్ నాయి ఖాదీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్ఐనీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**టీ మీడియా, ఏప్రిల్ 21, పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలోనీ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేష్ గౌడ్ ను బునాదిపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని కోరారు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సైనీ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానిచటం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ కాంటెస్టడ్ సర్పంచ్ వనం మల్లేష్ యాదవ్ నాగన్న యాదవ్ శ్యాంసుందర్ బొగ్గుల భరత్ మహేష్ సాయిసాగర్ సుధాకర్ నవీన్ గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్

**టీ మీడియా ఏప్రిల్ 21, పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మొక్కలు నాటి ఎమ్మెల్యే దంపతులకు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి పర్యావరణం పట్ల ఎంతో మక్కువ చూపిస్తారని కొనియాడారు వారి వివాహ వార్షికోత్సవం రోజున ఆడంబరాలకు వెళ్లకుండా పర్యావరణ పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటడం ద్వారా కార్యకర్తలకు ప్రజలకు మంచి సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారుఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని చైర్మన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ దయాకర్ రెడ్డి కౌన్సిలర్లు దాసరి జములమ్మ తాటికొండ కృష్ణ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ బుర్ర ముని రాముల యాదవ్ రాధాకృష్ణ, ఎల్లారెడ్డి సత్యనారాయణ లక్ష్మణ్ నాయుడు యుగేందర్ రెడ్డి రణధీర్ రెడ్డి పిచికలపాడు సర్పంచ్ జయన్న వినయ్ కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు ప్రధానం

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం (బి) లో తెలంగాణ సంక్షేమ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకత, వాక్చాతుర్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన అరవింద్, చంద్రశేఖర్, రాంబాబు, తరుణ్, రాజశేఖర్ తదితర విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు వనపర్తి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరై నగదు బహుమతులు ఎగ్జామ్ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలను అధిరోహించడానికి ఇవి పునాది వేస్తాయని పేర్కొన్నారు. అలాగే జాతీయ సివిల్ సర్వీస్ దినోత్సవాన్ని (ఏప్రిల్ 21) పురస్కరించుకుని ఎమ్మెస్సీ విద్యార్థి మధు, డిగ్రీ విద్యార్థి అరవింద్ తదితరులు సివిల్ సర్వీసుల ప్రాముఖ్యత, దేశ నిర్మాణంలో వాటి పాత్రపై ప్రసంగించారు.







# శ్రీ శుభం గ్రూపు కార్యాలయం ప్రారంభం

- సంస్థ చైర్మన్ అక్కల మధుసూదన్ గౌడ్
- ఎండి భరత్ కుమార్

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ శుభం గ్రూపు కార్పొరేట్ కార్యాలయాన్ని గొప్పగా ప్రారంభించిన సంస్థ చైర్మన్ ఎ. మధుసూదన్ గౌడ్,ఎండి భరత్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ రంగంలో వేల మంది కి ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం అని, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో మా ప్రాజెక్టులలో ప్రాపర్టీ దొరుకుతుందని, అన్ని ప్రభుత్వ అనుమతులు, డిటిసిపి, రెరా అప్రూవల్ తో జాతీయ రహదారి 44 అడ్డాకుల్ దగ్గర 14"ఎకరాల, వనపర్తి పట్టణ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో 10"ఎకరాల డిటిసిపి నిర్మాణ ప్రాణాళికలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తెలిపారు.




# ఏసీబీ వలలో ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్

**టీ మీడియా,ఏప్రిల్21, వికారాబాద్:**
జిల్లా, మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఓ-1 బి. సరోజ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ . ఏఓ-2 హెచ్. రాణి, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌లపై క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు నమోదు చేయబడింది. గతంలో 16న, వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైమ్ నెం. 13/2026, బీఎన్ఎస్ సెక్షన్ 85, 351 (2) కింద ఫిర్యాదిదారునికి మరియు అతని కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయడానికి, ఏఓ-1 మరియు ఏఓ-2 రూ.60,000/- లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదిదారుని అభ్యర్థన మేరకు, వారు ఆ లంచాన్ని రూ.40,000/-కు తగ్గించారు. 23న, వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఏఓ-1 సమక్షంలో ఫిర్యాదిదారుడు ఏఓ-2కు రూ.20,000/- లంచంగా చెల్లించారు. ఫిర్యాదుదారుడు డిమాండ్ చేసిన లంచం మొత్తాన్ని సమకూర్చలేకపోయినప్పటికీ, నిందితులైన అధికారులు దానిని డిమాండ్ చేస్తూనే ఉండటంతో, ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ప్రాథమిక విచారణ జరిపిన అనంతరం, నిందితులైన అధికారులపై కేసు నమోదు చేయబడింది. ఈ కేసు దర్యాప్తులో ఉంది, మరియు చట్టపరమైన ప్రక్రియ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.



# కేజీబీవీ విద్యార్థులకు సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**
బిసి పొలిటికల్ జేఏసీ బి మహేందర్ నాయుడు ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా పాల్గొన్నారు. వనపర్తి జిల్లా టాపర్ మండల్ టాపర్ నిలిచిన మదనాపురం కేజీబీవీ ఆణిముత్యాలు. ఫార్మా టెక్నాలజీ 30 మంది విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ నాయుడు మాట్లాడుతూ వనపర్తి జిల్లా టాపర్ గా నిలిచిన అరుణ. మరియు మండల టాపర్ గా ఎం.రాధికను ఘనంగా సన్మానించారు. హాస్టల్లో ఏ సమస్య వచ్చినా విద్యార్థులకు బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన ముందు ఉండి పోరాడి పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించే విధంగా కృషి చేసిన కేజీబీవీ ఇంచార్జి అయినటువంటి ఎం.రేణుక, రాధిక, వైష్ణవిని సన్మానించిన బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా మహేందర్, నాయుడు సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు గూడుష మాట్లాడుతూ మరి ఎంతో అహ్లాదకరంగా ఉన్నటువంటి హాస్టల్లో చదువుకోవడంతో పాటు జిల్లా, మండల స్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధించడం సంతోషకరం. మరి ఇక్కడ ఉన్న టీచర్స్ ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఫార్మా టెక్నాలజీ మొదటి సంవత్సరంలోని 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషకరమని గుర్తు చేశారు. మరి ఇక్కడ ఉన్నటువంటి టీచర్స్ క్రమశిక్షణగా విద్యార్థులకు బోధనా అందిస్తున్నారు మరి వారికి చదువుతోపాటు మెనూ ప్రకారం వారికి భోజనం ఏర్పాటు చేస్తే ఇంకా మెరుగ్గా చదువుకుంటారని మరి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. రేణుక మాట్లాడుతూ జిల్లా టాపర్ గా మండల టాపర్ గా నిలిచినటువంటి మా విద్యార్థులును చూస్తుంటే చాలా సంతోషకరం ఉంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుతోపాటు వారికి మెనూ ప్రకారం భోజన వసతి అందిస్తున్నాము. తల్లిదండ్రులు సన్మాన కార్యక్రమానికి హాజరైనందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ పొలిటికల్ జేఏసీ సహయ సహకారాలు మాకు ఎల్లవేళలా ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్. రవికుమార్, నాగన్న విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ రెండు కొత్త యాప్స్

- ఆఫీసులకు వెళ్లే పనిలేదు!

**టీ మీడియా, ఏప్రిల్ 21, ఢిల్లీ బ్యూరో :**
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులతో పాటు ఏజెంట్లకు కూడా గుడ్?న్యూస్? చెప్పింది. తమ సేవలను మరింత వేగవంతం చేసేందుకు రెండు యాప్?లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్స్? ద్వారా కస్టమర్లు సులువుగా సేవలు పొందవచ్చు. ఎల్ఐసీ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దనే సెకన్లలోనే ఏ పనైనా పూర్తి చేయవచ్చు. మరి ా×జ తీసుకొచ్చిన ఆ యాప్స్? ఏంటి? వాటివల్ల ఉపయోగాలు ఏమున్నాయో ఈస్టోరీలో చూద్దాం. ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన డిజిటల్ ప్రయాణంలో ముందడుగు వేసింది. పాలసీదారులు, మార్కెటింగ్ సిబ్బంది కోసం రెండు మొబైల్ యాప్‌లను బుధవారం(ఏప్రిల్? 15వ తేదీన) ఆవిష్కరించింది. కస్టమర్ల కోసం "మై ఎల్ఐసీ", ఏజెంట్ల కోసం "సూపర్ సేల్స్ సాథీ" పేర్లతో యాప్స్?ను అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్స్? వల్ల లాభాలు: వినియోగదారులకు సౌలభ్యాన్ని పెంచడం, మార్కెటింగ్ సిబ్బంది సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ యాప్‌లను రూపొందించారు. ఆఫీసులకు వెళ్లే అవసరం లేకుండా.. కేవలం ఇంటి వద్ద నుంచి ఈజీగా పనులు చేసుకోవచ్చు. ఎల్ఐసీ డిజిటల్ వ్యవస్థ కేవలం సేవలకే పరిమితం కాకుండా వ్యూహాత్మక వేదికగా మారుతోందని సంస్థ పేర్కొంది. ఈ రెండు మొబైల్ యాప్‌లు సంస్థ వృద్ధిని, సేవా సామర్థ్యాన్ని విస్తరించడంలో కీలకంగా మారతాయని వెల్లడించింది.

**వినియోగదారుల కోసం "మై ఎల్?ఐసీ" యాప్?**
మైఎల్ఐసీలో.. పాలసీదారులు సులభంగా తమ బీమా పాలసీలను నిర్వహించుకోవచ్చు. సెకన్స్?లో ఆన్‌లైన్‌లో ప్రీమియం చెల్లించవచ్చు. పాలసీ నుంచి లోన్? కూడా తీసుకోవచ్చు. ఆగిపోయిన పాలసీలను రెన్యువల్? చేసుకోవచ్చు. అంతేకాకుండా కొత్త పాలసీల గురించి సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇ-కేవైసీని పూర్తి చేయవచ్చు.



# ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో ఎక్కడ

- అధికారులపై వర్మ ఆగ్రహం

**టీ మీడియా,ఏప్రిల్21,పిఠాపురం :**
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో మరోసారి కూటమి నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రోటోకాల్ వషయంలో నేతలు గొడవకు దిగారు. పిఠాపురం పడా కార్యాలయంలో కూటమి నేతలు కుమ్ములాటకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రోటోకాల్ రగడ మరోసారి తెరపైకి వచ్చింది. ఎన్యుమరేటర్లకు మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో ఈ వివాదం చెలరేగింది. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడంపై మాజీ ఎమ్మెల్యే వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఫొటో ఎక్కడంటూ అధికారులను వర్మ నిలదీశారు. మాజీ ఎమ్మెల్యేలు వర్మ, పెండెం దొరబాబు ఒకరినొకరు నెట్టుకుంటూ వాగ్వాదానికి దిగారు. అధికారుల తీరుపై తెలుగు తమ్ముళ్లు విరుచుకుపడ్డారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తారా అంటూ నినాదాలు చేశారు. పడా కార్యాలయం వద్ద కూటమి శ్రేణులు భారీగా మోహరించారు. కార్యకర్తల పోటాపోటీ నినాదాలతో పడా ఆఫీస్ ప్రాంగణం రణరంగంగా మారింది. అధికారుల నిర్లక్ష్యమే ఈ ఉద్రిక్తతకు కారణమని వర్మ ఆరోపించారు.

**అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు**
పడా కార్యాలయంలో నెలకొన్న ప్రోటోకాల్ వివాదంపై మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్?కి ఫిర్యాదు చేశారు. మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడంతో అధికారులు ప్రోటోకాల్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్?కు ఫిర్యాదు చేశారు. ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

**గతంలోనూ ఇలాంటి పరిస్థితులే**
పిఠాపురంలో గతంలోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ నాగబాబు హాజరయ్యారు. ఈ క్రమంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు బలాబలాలు ప్రదర్శించారు. జై వర్మ, జై టీడీపీ అంటూ తెలుగుదేశం శ్రేణులు నినాదాలు చేశారు. అందుకు ప్రతిగా జై జనసేన, జై పవన్ అంటూ జనసైనికులు నినాదాలు చేశారు. సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు వర్మకు ఆహ్వానం లేదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పట్లో వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశంగా మారింది.



# పాతబస్తీలో జంటహత్యల కలకలం

**టీ మీడియా,ఏప్రిల్21, హైదరాబాద్:**
పాతబస్తీ మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పురాలో డబుల్ మర్డర్ కలకలం రేపుతోంది. అన్న ఆదిల్ ఖాన్ సొంత తమ్ముడు అఖిల్ ఖాన్, అడ్డొచ్చిన తమ్ముడి భార్య అజ్మీరాబేగంను పొడిచి చంపాడు. నాలుగు నెలలుగా అన్నదమ్ముల మధ్య డబ్బు విషయంలో గొడవ జరుగుతోంది. అన్న ఆదిల్ దగ్గర తమ్ముడు అఖిల్ ఖాన్ రూ. 3 లక్షలు అప్పు తీసుకున్నాడు. తీసుకున్న డబ్బు ఇవ్వడం లేదన్న కోపంతో ఆదిల్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగు వారిని, స్థానిక నివాసితులను ప్రశ్నించారు. వారు అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, వ్యక్తిగత వివాదాల కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో నాగర్‌కర్నూలు జిల్లా రైతుల ధర్నా

- రూ.250 కోట్లు కాజేసిన ఫైనాన్స్ వ్యాపారి
- 25 గ్రామాలకు చెందిన 3,000 మందికిపైగా బాధితులు

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**



రైతుల నుంచి రూ.250 కోట్లు కొట్టేసిన ఘరానా మోసం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కింద నాగర్ కర్నూల్, కొల్హాపూర్?కు చెందిన భూమి కోల్పోయిన రైతులకు సంబంధించిన సొమ్మును కాజేసిన ఘటన సంచలనం సృష్టించింది. పూర్తి వివరాల్లోకి వెళితే,

**మంచి వడ్డీ ఇస్తామని నమ్మబలికి**

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ పేరుతో ఇట్యాల సాయిబాబా అనే ప్రధాన నిందితుడు వ్యాపారం చేస్తున్నారు. అతనితో పాటు ఇట్యాల ధనుంజయ్, ఇట్యాల బాలీశ్వర్, ఇట్యాల తుకారాం, నాగం కరుణాకర్ రెడ్డి, నాగం బుచ్చిరెడ్డి, రెవెల్లి జానకిరామ్ రెడ్డి, తాడురి శ్రీనివాస్ అనే వ్యక్తులతో కలిసి రూ.250 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బాధిత రైతులు ఆరోపించారు. వీరంతా బాధితుల గ్రామాలకు వచ్చారని చెప్పారు. ఆయా గ్రామాల్లోని రైతులను తక్కువ ధరలో భూములు ఇప్పిస్తామని, మంచి వడ్డీ ఇస్తామని నమ్మబలికారని పేర్కొన్నారు. ఇదే తరహాలో నిర్వాసిత గ్రామాల్లో ప్రచారం నిర్వహించారని చెప్పారు. దీంతో గ్రామాల్లోని ప్రజలు వీరి మాటలను నమ్మారు. సుమారు 25 గ్రామాలకు చెందిన 3,000 మంది భూ నిర్వాసితులు, రైతులకు సంబంధించిన సుమారు రూ.250 కోట్ల నష్ట పరిహారం డబ్బులు కొల్లగొట్టారని వివరించారు.

**మోసపోయామని గ్రహించిన బాధితులు**

రోజులు గడుస్తున్నా వారి నుంచి ఎలాంటి స్పందనా రాకపోవడంతో వారంతా ఘరానా దొంగల చేతిలో మోసపోయామని గ్రహించారు. చివరిగా రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టు నిందితుల ఆస్తులు జప్తు చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా నిందితుల్లో ఒకరైన ధనుంజయ్ గుప్తా హైదరాబాద్ కుషాయిగూడ సుభాష్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు గ్రామస్తులకు తెలిసింది. దీంతో మంగళవారం 25 గ్రామాలకు చెందిన సుమారు 300 మంది బాధితులు నిందితుడి ఇంటి ముందు బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు.

**వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**

ఈ సందర్భంగా బాధితులకు అండగా పాశం యాదగిరి నిలిచారు. ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని చట్టం ఉన్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని పాశం యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనుంజయ్ గుప్తా అనే నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇలాంటి నిందితులను సంఘ బహిష్కరణ చేసి కాలనీ నుంచి తరిమికొట్టాలని, సమాజం నుంచి వెలివేయాలని అన్నారు. బాధితులకు అండగా పౌర సమాజం నిలబడి అన్నివిధాలుగా న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తుకు ఆసరాగా ఉంటుందని : పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల ప్రాజెక్టు కింద తమ భూములు పోయినందుకు, స్థిరాస్తి పోయినందుకు ఎంతో బాధపడ్డామని బాధిత రైతులు పేర్కొన్నారు. తమ డబ్బులు రాగానే వారి భవిష్యత్తుకు ఆసరాగా ఉంటుందని నిందితుల చేతికి డబ్బులిచ్చామని తెలిపారు. ఇదే తరహాలో మాయమాటలు చెప్పి 25 గ్రామాలకు చెందిన ప్రజలను మోసగించారని వివరించారు. అందరి నుంచి సుమారు రూ.250 కోట్లు నగదును కాజేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# తమిళనాడు, బంగాల్‌లో ప్రచారానికి తెర

- 23న ఉదయం 7 గంటలకు పోలింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 21, ఢిల్లీ బ్యూరో :**




తమిళనాడు, బంగాల్?లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

తమిళనాడులో ముగిసిన ఎన్నికల ప్రచారం

తమిళనాడులోని 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగుతున్న ఎన్నికల ప్రచార కోలాహలం ఈ సాయంత్రం ముగిసింది. ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. తమిళనాడులో సుమారు 5.67 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు.

బంగాల్ తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 142 అసెంబ్లీ స్థానాలకు రెండో విడత పోలింగ్ ఈ నెల 29న జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# చొరవ తీసుకోండి'

- సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం లేఖ

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**



లోక్?సభలో డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో భాగంగా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపిన విషయం తెలిసిందే. తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాలి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనపై ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చొరవ తీసుకోవాలని చంద్రబాబు నాయుడుకు పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. తేజస్వీ సూర్య భారత్-పాకిస్థాన్‌తో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించేందుకు లోక్?సభ స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు. విభజన జరిగి పదేళ్లు గడిచినప్పటికీ పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేయడం రెండు రాష్ట్రాలకు మంచిది కాదని పొన్నం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలు రగిలించేలా ఉన్నాయని అన్నారు. అసందర్భ వ్యాఖ్యలు తెలుగు వారి మధ్య వైషమ్యాలు రగిలిస్తాయని లేఖలో వివరించారు. ఎన్డీఏ కూటమి సీనియర్ నేతగా చంద్రబాబు నాయుడు దీనిపై చొరవ తీసుకుని, మరే ఎంపీ రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ద్వేషాలు రగిలిస్తాయి

కొన్ని విషయాలు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం ఎంతో అవసరమని భావించి తెలంగాణ ఉద్యమకారుడిగా, మాజీ పార్లమెంట్ సభ్యుడిగా లేఖ రాస్తున్నట్లు పొన్నం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పూర్తిగా రాజ్యాంగబద్ధం, పార్లమెంట్ ఆమోదంతో జరిగిన ప్రక్రియ అని, దానిపై వివాదాస్పద వ్యాఖ్యలు తెలుగు వారి మధ్య ద్వేషాలు రగిలిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన భారత్-పాకిస్థాన్ పోలిక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### అన్నదమ్ముల్లా ఉంటున్నారు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ భావోద్వేగాలను దెబ్బతీశాయని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విభజన వ్యాఖ్యలే ఈ వివాదాలకు మూలమని ఆరోపించారు. విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేసే నేతలను కట్టడి చేయాలని చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రజలు అన్నదమ్ముల్లా ఉంటున్నారని వెల్లడించారు. రెండు రాష్ట్రాలు పోటీగా అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజనపై వివాదాస్పదంగా మాట్లాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, అనవసరంగా ద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదని హితవు పలికారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.

### తీవ్రంగా స్పందించిన పొన్నం ప్రభాకర్

తెలంగాణపై బీజేపీ నిరంతరం విషపూరిత వ్యాఖ్యలు చేస్తోందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్?సభలో తెలంగాణను అగౌరవపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్? ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి సైతం తేజస్వీ వ్యాఖ్యలను ఖండించారు.

### కేంద్రమంత్రి క్షమాపణలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఎంపీ తేజస్వి సూర్య ఆలా మాట్లాడాసింది కాదని, తేజస్వి సూర్య ఫ్లోలో అలా మాట్లాడారని కేంద్ర కార్మిక సహాయ శాఖ మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి శోభా క్షమాపణలు చెప్పారు.







# బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**




ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం, వితంతువులు, స్పౌజ్, కొన్ని కేటగిరీల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనగణన విధుల్లో ఉన్న వారికి బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు షెడ్యూలు విడుదలయింది. సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ బదిలీల మార్గదర్శకాలతో ఆర్థిక శాఖ జీవో 38 విడుదల చేసింది. మే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది డిసెంబరు 31 నాటికి ఒకే చోట నాలుగేళ్లు పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది మే 31లోగా ఉద్యోగ విరమణ చేసే వారికి స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్ లో 40 శాతానికి మించి ఉద్యోగును బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. స్పౌజ్, వితంతువు, వచ్చే ఏడాది మే 31లోగా రిటైర్ అయ్యే వారు, 70 శాతానికి మించి వైకల్యం ఉన్న వారు మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్న వారు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంట్, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రస్తుతం అప్రాధాన్యత పోస్టుల్లో ఉన్న ఉద్యోగులను ప్రాధాన్యత స్థానాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో వెల్లడించింది. కఠినమైన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారికి కూడా బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. స్పౌజ్ కేటగిరీలో మూడేళ్ల ఏళ్ల నిబంధన వర్తించదు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. విద్యాశాఖ, పోలీస్, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, రవాణ, అటవీ శాఖలు విడిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేస్తాయి.

**5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు**

మే 1 నుంచి 7 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. మే 8 నుంచి 15 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్ల స్వీకరిస్తారు. ఉద్యోగి గరిష్టంగా 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు. మే 16 నుంచి 24 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి 25 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. బదిలీ ఉత్త్వులు ఇచ్చిన మూడు రోజుల్లో ఉద్యోగి రిలీవ్ అయినట్లుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. జనగణన విధుల్లో ఉన్న బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది.


**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపడతారు. అవసరమైతే హార్డ్‌షిప్ పోస్టులకు లాటరీ విధానం అమలు చేస్తారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీల ప్రక్రియ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చేపట్టనున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీ

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం

**టీ మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**



సీఎం అంటే చాలా హుందాగా వ్యవహరించాలని రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్? నేత హరీశ్‌రావు హితవు పలికారు. కేసీఆర్ సభ పెట్టుకున్న రోజే రేవంత్ రెడ్డి సభ పెట్టారని, కేసీఆర్ మాట్లాడటం ప్రారంభించగానే రేవంత్ రెడ్డి మాట్లాడారని తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

### రేవంత్ రెడ్డి స్ట్రీట్‌మెన్‌గా మాట్లాడారు

యూట్యూబ్‌లో కేసీఆర్ ప్రసంగాన్ని 36 లక్షల మంది చూశారని, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షల మంది చూశారని ఎద్దేవా చేశారు. ఎవరి రేటింగ్ ఏంటి? ఎవరి స్థాయి ఏంటో నిన్న ప్రజలకు అర్థమైందని అన్నారు. కేసీఆర్ 50 నిమిషాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తలేదని గుర్తు చేశారు. కేసీఆర్ స్టేట్‌మెన్‌గా మాట్లాడితే, రేవంత్ రెడ్డి స్ట్రీట్‌మెన్‌గా మాట్లాడారని, కాంగ్రెస్ మళ్లీ గెలవదు కానీ, మిగతా రెండున్నరేళ్లు బాగా పాలిస్తే కనీసం డిపాజిట్లు వస్తాయని సూచించారు.

### అందుకే ఢిల్లీ వెళ్లా

తన ఢిల్లీ పర్యటనపై కూడా రేవంత్ రెడ్డి చిల్లర ప్రచారం చేశారన్న హరీశ్‌రావు, పార్టీ అధ్యక్షుడి సూచన మేరకే ఢిల్లీకి వెళ్లి లాయర్లను కలిశానని చెప్పారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీకి వెళ్లి లాయర్లను కలిశానని అన్నారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లానని గుర్తు చేశారు. నాలుగున్నరేళ్లుగా రేవంత్ రెడ్డి స్టే మీద ఉన్నారు : ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఓటుకు నోటు కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించామని, ఓటుకు నోటు కేసులో బీఆర్ఎస్ నేతలు ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారని, నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని వెల్లడించారు. రేపటి విచారణలో ముద్దాయిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, నాలుగున్నరేళ్లుగా రేవంత్ రెడ్డి స్టే మీద ఉన్నారని తెలిపారు. కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారు : రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వాళ్లతో తిరిగారని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే ఒక్క ఎకరానికి రైతుభరోసా వేశారని, పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిందని, పంట చేతికి వచ్చాక వేశారని తెలిపారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని, రెండు పిల్లర్లు కుంగిపోయాయని, మరమ్మతులు చేస్తామని నిన్న చెప్పారని అన్నారు. వచ్చే ఏడాది ఎల్‌నినో రానుందని తెలియడంతో మేడిగడ్డ అవసరం తెలిసిందని, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని, కాళేశ్వరం వృథా అయితే మూసీలోకి గోదావరి నీళ్లు ఎలా ఎత్తిపోస్తావని ప్రశ్నించారు.

# సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు

- సీఎం చంద్రబాబు

**టీ మీడియా,ఏప్రిల్21, విరుధ్‌నగర్ :**




ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో రోజు తమిళనాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విరుధ్‌నగర్ జిల్లాలో ఆయన పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్డీయే తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉందని ఆయన అన్నారు. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చిందని పేర్కొన్నారు. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలని, కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

**ఎన్డీయేను బలపరచాలి**

తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉందని, సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నట్లు అయన వివరించారు. అభివృద్ధి కావాలంటే ఎన్డీయేను బలపరచాలని స్పష్టం చేశారు. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. భాషలు వేరు కావచ్చు కానీ మనమంతా భారతీయులమని గుర్తుంచుకోవాలని ఆయన ఇన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం తమిళనాడుకు నష్టం కాదా? రాజకీయ ప్రయోజనాల కోసమే తపన పడ్డారు తప్ప వారికి ఒరిగేదేమీ ఉండదు. ప్రత్యామ్నాయాలు సూచించకుండా బిల్లు అడ్డుకుంటే ఏమనాలి అని చంద్రబాబు ప్రశ్నించారు.

**ప్రత్యామ్నాయం ఉంటే చెప్పండి**

తాను 48 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, 1978లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యానని, ఆనాడే మహిళా రిజర్వేషన్ బిల్లును దేవెగౌడ ప్రవేశపెట్టారని తాను యూఎఫ్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు బిల్లు పెట్టారని గుర్తు చేసుకున్నారు. 2, 3 సార్లు వాజ్‌పేయి బిల్లు పెట్టారన్న చంద్రబాబు, యూపీఏ హయాంలో కాంగ్రెస్ బిల్లు తీసుకొచ్చిందని, బీజేపీ మద్దతుతో బిల్లు పాస్ అయిందన్నారు. 2023లో మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారని, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలనేది ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బిల్లును అడ్డుకోవడం వల్ల ఏం సాధించారు? 1996 నుంచి బిల్లుకు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. డీ లిమిటేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా ఉంటే చెప్పొచ్చు కదా? ప్రజల దృష్టి మళ్లించేందుకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. బిల్లు అడ్డుకున్నారంటే, మహిళా సాధికారిత ఇష్టం లేదా? డీలిమిటేషన్ వల్ల నష్టమేంటో బిల్లును అడ్డుకుంటున్న వారు చెప్పాలి. దక్షిణాదిలో జనాభా తగ్గింది తలసరి ఆదాయం పెరిగింది.